క్లుప్తంగా

పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నిక

మంచాల: పీఆర్‌టీయూ టీఎస్ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా వెంకటేశ్‌ను ఎన్నుకున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్ తెలిపారు. శనివారం మండల పరిధి నోముల గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యలు, విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సంఘం రాజీలేని పోరాటం చేస్తుందని తెలిపారు. సంఘం మండల గౌరవ అధ్యక్షుడిగా ఎండీ జావీద్, మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్‌ను ఎన్నుకున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారి పరమేష్, నాయకులు జమీర్, రాములు, సీతారాం నాయక్, రాజు, బాషయ్య, శ్రీను, లింగం తదితరులు పాల్గొన్నారు.

శ్రావణమాస సామూహిక వ్రతాలు

యాచారం: శ్రావణమాస శనివారాన్ని పురస్కరించుకుని మొండిగౌరెల్లి గ్రామం స్వయంభు శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో భక్తులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. అనంతరం మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ.. నృసింహ స్వామి అంటే తమకు ఎనలేని విశ్వాసం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు గుర్రం చెన్నకేశవరెడ్డి, బాల్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, రవీందర్, శ్రీనువాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

దిల్‌సుఖ్‌నగర్: వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు నివారణ చర్యలు తీసుకోవాలని ఆర్‌కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి అన్నారు. శనివారం ఆర్‌కేపురం డివిజన్‌లో వర్షాకాలంలో వ్యాప్తిచెందే వ్యాధులపై నిర్వహించిన అవగాహన సదస్సులో కార్పొరేటర్ పాల్గొని మాట్లాడారు. దోమల వల్ల మలేరియా, డెంగీ, బోధకాలు, చికెన్ గున్యా వస్తాయన్నారు. ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి రోగాలు దరిచేరవన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మన్సూరాబాద్: హయత్‌నగర్ పరిధి ప్రియదర్శిని కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కల్మెకొలన్ శేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా నరసింహా, ప్రధాన కార్యదర్శిగా కే.సురేంద్రకుమార్, జాయింట్ సెక్రటరీగా ఆర్.బుచ్చిరెడ్డి, కోశాధికారిగా వెంకట్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి.శంకర్, కార్యనిర్వహక అధ్యక్షులుగా ఎం.సోమ్లానాయక్‌తో పాటు కార్యవర్గ సభ్యులు, ముఖ్య సలహాదారులు, గౌరవ సలహాదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి తెలిపారు.

కొత్తపల్లిలో కంపు..కంపు

ఏడో వార్డులో రోడ్డుపై ప్రవహిస్తున్న డ్రైనేజీ

యాచారం: డ్రైనేజీ కంపు కొత్తపల్లి గ్రామస్తులకు ఇబ్బందిగా మారింది. మురుగు జలాలతో వస్తున్న దుర్వాసనకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మురుగు కాలువలు నిండి రోడ్డుపై ప్రవహిస్తున్నాయని, దీంతో ఇంట్లో ఉండలేక, వీధుల్లో నడవలేక ఇక్కట్లు పడుతున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు, ఈగలు విజృంభిస్తున్నాయని, తద్వారా విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే పలువురు వైరల్ ఫీవర్‌తో ఆస్పత్రుల పాలయ్యారని వెల్లడించారు. ఇదే విషయాన్ని పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రత్యేక అధికారికి పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సబంధిత ఉన్నతాధికారులు స్పందించి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరుతున్నారు.

ఆకట్టుకున్న బాలసభ



తోటివారికి విద్యా బోధన చేస్తున్న విద్యార్థినులు

తలకొండపల్లి: విద్యార్థులు నిర్వహించిన బాలసభ ఆకట్టుకుంది. మండల కేంద్రంలోని కస్తూర్బా గురుకుల బాలికల పాఠశాలలో వందే మాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బాలసభ నిర్వహించారు. ఇందులో విద్యార్థినులు ఉపాధ్యాయులుగా వ్యవరించి, తోటివారికి పాఠాలు చెప్పారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో స్పెషల్ ఆఫీసర్ రేణుక, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ వలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

చిన్నారులకు అభినందనలు

మాడ్గుల: వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేజీబీవీలో నిర్వహించిన బాలసభ ఆకట్టుకుంది. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ప్రతి శనివారం సభ నిర్వహిస్తున్నారు. ఇందులో విద్యార్థినులే డీఈఓ, ఎంఈఓగా వ్యవహరించడంతో పాటు.. నృత్యం చేస్తారు. తోటివారికి పాఠాలు బోధిస్తారు. సభలో ప్రతిభ చూపిన చిన్నారులను ఎస్ఓ రేఖ అభినందించారు. ఇందులో ఫౌండేషన్ సభ్యులు విజయ్, ఉపాధ్యాయులు, అక్షర జ్యోతి కోఆర్డినేటర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

క్వార్టర్లు శిథిలం!

నిర్వహణ కరువై నిరుపయోగంగా..

- పట్టించుకోని సంబంధిత అధికారులు



పిచ్చి మొక్కల మధ్య సిబ్బంది క్వార్టర్లు



శిథిలావస్థకు చేరిన క్వార్టర్లు

కందుకూరు: లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనాలు నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకున్నాయి. అయినా కనీసం వాటికి మరమ్మతులు చేయించాలనే విషయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో విష పురుగులు, సర్పాలకు ఆవాసంగా మారాయి. ఇదీ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కనే సిబ్బందికి కేటాయించిన భవనాల దుస్థితి.

మూడు భవనాలు

కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కనే 27 ఏళ్ల క్రితం వైద్యులు, సిబ్బంది నివాసం ఉండేలా మూడు భవనాలు నిర్మించారు. అవి ప్రస్తుతం పిచ్చి మొక్కలు మొలసి, తలుపులు, కిటికీలు విరిగిపోయి శిథిలావస్థకు చేరాయి. స్లాబ్ పైకప్పు, గోడలు సైతం వర్షం కురిసినప్పుడు లీకవుతున్నాయి. దీంతో ఆ వైపు వెళ్లాలంటేనే అటు సిబ్బంది, ఇటు రోగులు భయపడుతున్నారు. 24 గంటల పీహెచ్‌సీ కావడంతో స్టాఫ్ నర్సు, వాచ్‌మన్ అక్కడే ఉండాలి. ప్రస్తుతం భవనాలు ఉపయోగంలో లేక ఇబ్బందిగా మారింది.

అనువైన భవనాలు లేక..

కందుకూరు డివిజన్ కావడంతో డిప్యూటీ డీఎంహెచ్ఓ కార్యాలయం ఇక్కడే ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం ఇందుకు అనువైన భవనాలు లేవు. దీంతో సరూర్‌నగర్ నుంచే సేవలు అందిస్తున్నారు. ఇప్పుడు ఉన్న శిథిల భవనాల స్థానంలో కొత్తగా పెద్ద హాల్‌తో కూడిన భవనంతో పాటు పైన అదనంగా గదుల నిర్మాణం చేపడితే భవనాల కొరత తీరే అవకాశం ఉంటుంది. అప్పుడు డిప్యూటీ డీఎంహెచ్ఓ ఇక్కడి నుంచే సేవలందించే వెసులుబాటు కలుగుతుంది. అంతేకాకుండా ఆశవర్కర్లు, లేదా డివిజన్ స్థాయిలో సమావేశాలు నిర్వహించేందుకు అనువుగా ఉంటుంది. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని నూతన నిర్మాణాలు చేపట్టాలని స్థానికులు, సిబ్బంది కోరుతున్నారు.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్



ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పూజకు ల్యాప్‌టాప్ అందజేస్తున్న అతిథులు

చేవెళ్ల: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సీఐలు భూపాల్ శ్రీధర్, రాజేందర్‌గౌడ్‌లు పేర్కొన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో శనివారం వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలను ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ భూపాల్ శ్రీధర్, అల్వాల్ సీఐ (కళాశాల పూర్వ విద్యార్థి) రాజేందర్‌గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో విలువైనదని, దీనిని వృథా చేయొద్దన్నారు. గొప్ప, గొప్ప లక్ష్యం పెట్టుకుని వాటిని సాధించే వరకూ వెనుకడుగు వేయొద్దని సలహాఇచ్చారు. బాగా చదువుకొని పుట్టిన ఊరికి, తల్లిదండ్రులకు, కళాశాలకు కీర్తి తీసుకరావాలన్నారు. అల్వాల్ సీఐ రాజేందర్‌గౌడ్ ఈ కళాశాలలోనే చదివి ఈ స్థాయికి ఎదిగినందుకు ఎంతో గర్వంగా ఉందని కళాశాల యాజమాన్యం పేర్కొన్నారు. అనంతరం కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో సెకండ్ ర్యాంక్ సాధించిన విద్యార్థిని ఎ. పూజకు ల్యాప్‌టాప్‌ను బహుమతిగా అందజేశారు. పదోతరగతిలో 10జీపీఏ సాధించిన సాయి మనోజ్ఞకు రూ. 10వేలు ప్రోత్సాహకంగా కళాశాల తరుపున ముఖ్యఅతిథులు అందజేశారు. కళాశాల చైర్మెన్ దేవర వెంకట్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, డైరెక్టర్లు ఇంద్రసేనా రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, రాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

షాద్‌నగర్: నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 48 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. ఇందులో భాగంగానే ఆరోగ్య శ్రీ పథకం కింద పేదలకు రూ.10లక్షల వరకూ వైద్యాన్ని ఉచితంగా అందజేస్తుందన్నారు. కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య చికిత్సలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరుపేదల ఆరోగ్యభద్రతే లక్ష్యమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మండల అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, సయ్యద్‌సాధిక్, పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, కృష్ణ, సుదర్శన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోండి

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు

మీర్‌పేట: కార్పొరేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన కట్టడాలను తొలగించాలని కోరుతూ 12వ డివిజన్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవినాయక్ శనివారం స్థానిక బీజేపీ నాయకులతో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. కార్పొరేషన్‌లో ప్రభుత్వ భూమిని ఇష్టానుసారంగా ఆక్రమించి అనుమతులు లేకుండానే ఇళ్లు, అపార్ట్‌మెంట్లు నిర్మించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, దీంతో పాటు మూడు చెరువుల ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలు చేపట్టారని, వీటన్నింటిపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కమిషనర్ త్వరలోనే సందర్శించి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు రవినాయక్ తెలిపారు.

బోనాల ఉత్సవాలకు విరాళం



ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న ట్రస్ట్ నిర్వాహకులు

కడ్తాల్: మండల కేంద్రంలో సోమవారం నిర్వహించే పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు, ఆలయ అభివృద్ధికి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సంయుక్తంగా రూ.40 వేల విరాళం ప్రకటించారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 'గంప' ట్రస్ట్ చైర్మన్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా రూ.30 వేలు, 'రాధాకృష్ణ' ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్ రూ.10 వేలను ఉత్సవ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సత్యం యాదవ్, ఉత్సవ కమిటీ నాయకులు మల్లేశ్‌గౌడ్, చేగూరి రాములు, టిక్‌లాల్ నాయక్, కృష్ణనాయక్ ఉన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన

తలకొండపల్లి: పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం ఘనంగా జరిగింది. మండల పరిధి చెన్నంపల్లిలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో శనివారం విగ్రహం ప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠాపన పూజలు నిర్వహించారు. పండితులు నర్సింహ్మయ్య శర్మ, యాదగిరిల వేద మంత్రోచ్ఛారణలతో కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. అంతకు ముందు ఆలయంలో యజ్ఞ హోమం, అఖండ దీపారాధన, ఆగమ శాస్త్రం ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు శ్రీనివాస్‌ను సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ అజీజ్, లక్ష్మీనారాయణ గౌడ్, సదానందం గౌడ్, నరేందర్ గౌడ్, వెంకటయ్య, రామస్వామి, అంజయ్య, రాజేందర్, చంద్రయ్య, శ్రీనివాస్, లక్ష్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



హోమంలో పాల్గొన్న భక్తజనం

సాంకేతిక రంగాల్లో పురోగతి సాధించాలి

జేఎన్‌టీయూహెచ్ యూజీసీ డైరెక్టర్ డాక్టర్ విశ్వనాథ్

ఇబ్రహీంపట్నం రూరల్: పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక రంగంలో పురోగతి సాధించాలని జెఎన్‌టీయూహెచ్ యూజీసీ డైరెక్టర్ డాక్టర్ జీకే విశ్వనాథ్ అన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధి ఎంపీపటేల్‌గూడ సమీపంలోని విశ్వేశ్వరయ్య ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంజినీరింగ్ విద్యలో అపారమైన అవకాశాలు ఉన్నాయని, కష్టపడి కాకుండా ఇష్టంతో చదివితే జీవితంలో సులభంగా స్థిరపడవచ్చునని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ వంగీపురం శ్రీనాథచారి, కళాశాల సెక్రటరీ శ్రీధర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ కన్నయ్య శెట్టి, కోశాధికారి రాములు, ప్రిన్స్‌పాల్ డాక్టర్ రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గురునానక్ విద్యాసంస్థలో..

విద్యార్థి దశలో ఎంచుకున్న లక్ష్యాలను చేరుకొని ఉన్నతంగా స్థిరపడాలని జెఎన్‌టీయూ హైదరాబాద్ రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు సూచించారు. పట్నం మున్సిపాలిటీ పరిధి గురునానక్ విద్యాసంస్థలో నూతనంగా చేరిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలానికి అనుగుణంగా విద్యార్థులు ముందుకు సాగాలని చెప్పారు. క్రమశిక్షణ, అంకితభావంతో విద్యనభ్యసిస్తే సాధించనిదంటూ ఏమీ లేదని, ముఖ్యంగా విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించాలని చెప్పారు. విద్యాసంస్థల వైస్ చైర్మన్, యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లి, ఎండీ ఎస్‌హెచ్ శైనీలు మాట్లాడుతూ నాలుగేళ్ల విద్యాభ్యాసం విజయవంతంగా ముగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గురునానక్ గురునానక్ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీనాథరెడ్డి, డాక్టర్ సంజీవ్ శ్రీవాస్తవ, ప్రిన్స్‌పాల్ వెంకటరావు, డాక్టర్ పార్థసారధి, అసోసియేట్ డైరెక్టర్ రిషి సయాల్, డీన్ రంగనాయకులు, కేదర్నాథ్, వినయ్‌చోప్రా, మాజీద్, అద్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వ్యాపారస్తులు ఉన్నత స్థాయికి ఎదగాలి

వనస్థలిపురం: వ్యాపారులు తమ తమ రంగాలలో ఉన్నత స్థాయికి ఎదగాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. శనివారం వనస్థలిపురంలోని గణేష్ కాన్ఫరెన్స్‌హాల్లో జరిగిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ మొదటి ఇన్‌స్టాలేషన్ ప్రోగ్రాం ఆఫ్ ఐసీఐ క్లబ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్లబ్ ఆధ్వర్యంలో వ్యాపారులకు వ్యాపార రంగంలో నూతన ఉత్తేజం, ప్రేరణను కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నందకిశోర్, సువిధ, నాగలక్ష్మి, శ్యాంసుందర్, నీరజ్, నవీన్, సతీష్, భావన శ్రీనివాస్, దూరయ్య, ఉపేందర్, శ్రీధర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

అనాథలకు చేయూతనివ్వడం బాధ్యత



విద్యార్థులకు రేషన్, బుక్స్, స్టేషనరీ అందజేస్తున్న థామస్

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేవుట్ కాలనీలోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు కోల్డ్‌వెల్ రిచర్డ్ బ్యాంకర్ ఎల్లిస్ హైదరాబాద్ హెడ్ క్వార్టర్స్ గ్లోబల్ హెడ్ థామస్ శనివారం రూ.1.50 లక్షల విలువ గల రేషన్, పుస్తకాలు, స్టేషనరీని అందజేశారు. ఈ సందర్భంగా గ్లోబల్ హెడ్ థామస్ మాట్లాడుతూ.. అనాథ విద్యార్థి గృహం ఒక అద్భుతమైన వసతి గృహమన్నారు.అనాథలకు చేయూతనివ్వడం బాధ్యతగా భావించాలన్నారు. గృహంలోని 115 మంది విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరానికి రేషన్, స్టేషనరీ, దుస్తులు గొడుగులు, వస్తువులను అందజేశామన్నారు. భవిష్యత్‌లో గృహ విద్యార్థుల చదువులు పూర్తయిన తర్వాత తమ కంపెనీలో ఇంజినీరింగ్, అకౌంట్స్ విభాగాల్లో అర్హత కలిగిన విద్యార్థులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ఆశిష్, రమాకాంత్, రమేష్, నరేష్, కంపెనీ స్టాఫ్ పాల్గొన్నారు.



మీర్‌పేటలో..



కడ్తాల్: చిన్నారులు, ఉపాధ్యాయులు



మహేశ్వరం: నాగారంలో



ఇబ్రహీంపట్నం: గోపిక వేషధారణలో..

ఘనంగా గోకులాష్టమి

- కన్నయ్య, గోపికల వేషధారణతో ఆకట్టుకున్న చిన్నారులు
- ఉత్సాహంగా ఉట్లు కొట్టిన విద్యార్థులు

కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం సెలవు దినం కావడంతో ముందస్తుగా పలు పాఠశాలల్లో జన్మాష్టమి నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఆటపాటలతో విద్యార్థులు నృత్యరూపకంగా చక్కగా అభినయించారు. బుడిబుడి అడుగులతో ఉత్సాహంగా ఉట్లు కొట్టగా.. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తంచేశారు.

–సాక్షి, నెట్‌వర్క్



అమనగల్లులో..



అబ్దుల్లాపూర్‌మెట్: అనాజీపూర్ ప్రభుత్వ పాఠశాలలో కన్నయ్య, గోపికల వేషధారణలో



ఆమనగల్లులో.. ఉట్లు కొడుతున్న చిన్నారులు

కబ్జా దారులపై చర్యలకు వినతి

మొయినాబాద్: సజ్జన్‌పల్లిలో ప్రభుత్వం పదిహేడేళ్లక్రితం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేస్తున్నారని శనివారం సీపీఐ ఆధ్వర్యంలో గ్రామస్తులు డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి కె శ్రీనివాస్ మాట్లాడుతూ 2007లో ప్రభుత్వం గ్రామంలోని 72 మందికి ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలు ఇచ్చిందన్నారు. ఆర్థిక ఇబ్బందులతో కొంత మంది ఇళ్లు నిర్మించుకోలేదన్నారు. ఈ విషయం తెలుసుకున్న కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇళ్ల స్థలాలపై కన్నేసి కబ్జాచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుని తమ ఇళ్ల స్థలాలను పరిరక్షించాలని కోరారు. స్పందించిన డిప్యూటీ తహసీల్దార్ వినోద్‌కుమార్ న్యాయం చేస్తానని వారికి హామీ ఇచ్చారన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో రైతు సంఘం మండల అధ్యక్షుడు వెంకటయ్య, గ్రామ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, గ్రామస్తులు రవీందర్‌రెడ్డి, విఠలయ్య, సయోజీరావు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం

షాబాద్: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమ్ము జంగయ్య మృతి తీరని లోటని సర్దార్ నగర్ మాజీ సర్పంచ్ మునగపాటి నర్సింహులు పేర్కొన్నారు. శనివారం మృతుడి కుటుంబాన్ని ఆయన పరామర్శించి ఓదార్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు.